## రైతన్న - మీ కోసం కార్యక్రమం విజయవంతం

కలికిరి, డిసెంబరు 3, ప్రభాతవార్త:

మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో కలికిరి మండలం వ్యవసాయాధికారిణి హేమలత పర్యవేక్షణలో రైతు సేవా కేంద్రాల్లో జరిగిన రైతన్న - మీ కోసం వర్క్‌షాప్ కార్యక్రమం విజయవంతమైంది. మండలంలోని మర్రికుంటపల్లె గ్రామ పంచాయతీలో జరిగిన రైతన్నా - మీ కోసం కార్యక్రమంలో వాల్మీకిపురం ఏడీఏ నాగప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ 2025-26 ఖరీఫ్ 2026, రబీ 2026-27 సంబంధించి యాక్షన్ ప్లాన్‌ను ప్రతి రైతు సేవా కేంద్రాల వారీగా తయారు చేస్తున్నట్లు వారు తెలిపారు. రైతులకు కావాల్సిన పనిముట్లు, టార్పాలిన్, డ్రిప్, స్పింకర్లు ప్రభుత్వానికి నివేదికలు మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ కార్యదర్శి వి.గంగాదేవి, హార్టికల్చర్ కళాశాల లెక్చరర్లు శాంతకుమారి, రామాంజనేయరెడ్డి, కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాస్, ఆత్మ బీటీఎం అమృతకుమార్‌రెడ్డి, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది ఎల్3 శశిరేఖ, పశువైద్యాధికారి గిరినాథ్‌రెడ్డి, కలికిరి మార్కెట్‌యార్డు ఛైర్మన్ మాలతి, మర్రికుంటపల్లె పంచాయతీ హార్టికల్చర్ అసిస్టెంట్ బిందు తదితరులు పాల్గొన్నారు.

## పంటలపై అవగాహన వర్క్‌షాప్

పెండ్లిమర్రి, డిసెంబరు 3, ప్రభాతవార్త:



మండలంలోని పాత సంగటిపల్లెలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించే దిశగా ఒక ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ పరిశోధన స్థానం ఊటుకూరు హెడ్ డా.ప్రభాకర్‌రెడ్డి, శాస్త్రవేత్త డా.సునీల్, మండల వ్యవసాయాధికారి కృష్ణ సుమంత్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు విలువైన సూచనలు అందించారు. ఈ వర్క్‌షాప్‌లో శనగ, మినుము, నువ్వులు వంటి పంటల్లో వచ్చే వివిధ రకాల తెగుళ్లు, పురుగులు మరియు వాటి నివారణకు అవసరమైన మందులపై విశదంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి కృష్ణ సుమంత్‌రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటేష్, రాజు, స్థానిక రైతులు పాల్గొన్నారు. రైతుల ఉత్పత్తి పెంపు, నష్టాల తగ్గింపు లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు రైతులకు ఎంతగానో దోహదపడుతున్నాయని అధికారులు తెలిపారు.

## అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

చిట్వేలి, డిసెంబర్ 3, ప్రభాతవార్త:

స్థానిక మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న 9 ఎస్జీటీ పోస్టులకు ఒప్పంద ప్రాతిపదికన ఎస్ఎస్ఏ నుండి అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్థానిక విద్యా శాఖ అధికారి ఖాజా మొయిద్దీన్ తెలిపారు. బుధవారం తాను మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం గతంలో విద్యా వాలంటరీ విధానంలో అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ పోస్టులను భర్తీ చేస్తుందన్నారు. మలేమార్పురం, చెన్నమరాజపోడు, చెర్లోపల్లి, గట్టుమీదపల్లి, తుమ్మకొండ అగ్రహారం, సీఎం రాచపల్లి ప్రాథమిక పాఠశాలలో ఒక్కొక్కటి చొప్పున 6 పోస్టులు, కె కందులవారిపల్లి, వెంకటరాజు పల్లి, నాగవరం ఉన్నత పాఠశాలలో 3 మూడు పోస్టులు కలిపి మొత్తం 9 ఎస్జీటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పదివేల రూపాయల జీతం ఉంటుందని, ఆసక్తి,అర్హత గల అభ్యర్థులు తమ సర్టిఫికెట్లు జతపరిచి నింపిన అప్లికేషన్ ఫారం ను డిసెంబర్ 4 అనగా బుధవారం సాయంత్రం 5 గంటల లోపల ఎంఈఓ కార్యాలయంలో ఇవ్వాలన్నారు. స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందని ఎంపికైన వారు డిసెంబర్ 8వ తేదీ నుంచి వీధుల్లోకి చేరుతారని ఎంఈఓ తెలిపారు.

## వ్యక్తిపై దాడి తీవ్ర గాయాలు

చిట్వేలి ,డిసెంబర్ 3, ప్రభాతవార్త:

స్థానిక మండల పరిధిలోని నాగవరం గ్రామంలో పాత కక్షల నేపథ్యంలో వ్యక్తిపై చాకుతో దాడి చేయగా తీవ్ర గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. బుధవారం పోలీసుల కథనం ప్రకారం డిసెంబర్ 2 మంగళవారం సాయంత్రం నాగవరానికి చెందిన జగదాభి ప్రసాద్ రాజు, నాగవరం రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన పవన్ కుమార్ రెడ్డి (27) వ్యక్తిపై చాకుతో దాడి చేసి వీపు పైన, పొట్ట పైన తీవ్ర గాయాలు చేశారని బంధువులు బుధవారం వివరాలు తెలపగా ప్రసాద్ రాజుపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరాలు వెల్లడించారు.

## విస్తృతంగా వాహనాలు తనిఖీలు

సిద్ధవటం డిసెంబర్ 3 ప్రభాతవార్త

కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట చెక్ పోస్ట్ సమీపాన విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రమాదాలు అరికట్టేందుకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహన పత్రాలు లైసెన్సు ఉండాలని తెలిపారు హెల్మెట్ ధరించని 12 ద్విచక్ర వాహనదారులకు ఒక్క వాహనానికి 185, రూ చొప్పున 2220 అపరాధ రుసుము విధించామని అన్నారు హైవే రోడ్డుపై ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలు నడపాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు తప్పని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు

## వారం రోజులు పాటు జాతీయస్థాయి ఎఫ్‌డిపి

రాజంపేట, డిసెంబర్3 ప్రభాతవార్త



అన్నమాచార్య విశ్వవిద్యాలయం ప్రోచాన్సలర్ సి. అభిషేక్ రెడ్డి సివిల్ ఇంజినీరింగ్ విభాగం నిర్వహించనున్న సస్టైనబుల్ ఇన్నోవేషన్స్ ఇన్ సివిల్ ఇంజినీరింగ్" ఒక వారం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ పోస్టర్‌ను బుధవారం విడుదల చేశారు. అనంతరం ఈ పోస్టర్‌ను అన్నమాచార్య విశ్వవిద్యాలయం చాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డికి, అలాగే ఏఐటీఎస్ రాజంపేట ప్రిన్సిపాల్ డా. ఎస్. ఎం. వి. నారాయణకి అందజేశారు. ఈ సందర్భంగా సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. ఎన్. ఆర్. గౌతమీ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఐఐటి మద్రాస్, ఐఐటి హైదరాబాద్, ఐఐటి తిరుపతి, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, ఎన్ఐటి వరంగల్, ఎంఐటీఎస్ వంటి ప్రముఖ జాతీయ విద్యాసంస్థల నిపుణులు, అలాగే ప్రముఖ పరిశ్రమల నుండి అనుభవజ్ఞులు పాల్గొని సెషన్లు నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులకు గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌లు, సస్టైనబుల్ కన్స్ట్రక్షన్ పద్ధతులు, పర్యావరణ హిత ఇంజినీరింగ్ సొల్యూషన్‌లు, ఆధునిక నిర్మాణ సాంకేతికతలు, భూకంప నిరోధక డిజైన్, జల వనరుల నిర్వహణ, అడ్వాన్స్‌డ్ సాఫ్ట్‌వేర్ టూల్స్‌పై అవగాహన లభించనుందని వివరించారు. అదనంగా పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాభివృద్ధి, కొత్త పరిశోధన దారులు, అకాడమిక్ నాణ్యత పెంపుకు అధ్యాపకులకు ఎంతో దోహదం చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలోని అన్ని బోధన సిబ్బంది పాల్గొనడం ద్వారా, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం, పరిశ్రమ-అకాడెమిక్ సంబంధాలను బలపరచడం, మరియు భవిష్యత్ పరిశోధనా అవకాశాలను విస్తరించడం సాధ్యమయ్యే అవకాశముంది. ఈ FDP ద్వారా విభాగం సస్టైనబుల్ టెక్నాలజీ ఆధారిత బోధనలో ముందంజలో నిలవనుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

పులివెందుల,డిసెంబర్ 3 , ప్రభాత వార్త :

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పులివెందుల ఇన్చార్జి మనోహర్ పులివెందుల నాయకులు గఫూర్, ఐద్వా జిల్లా అధ్యక్షులు ఐఎన్ సుబ్బమ్మలు తెలిపారు.పులివెందుల డ్రైవింగ్ స్కూల్ లో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వ పాలకులు ప్రభుత్వ సంస్థలను విస్తరించాల్సిన అవసరం ఉన్నది .కానీ వాటికి భిన్నంగా ప్రైవేటీకరణ చేస్తామని చెప్పడం సరైనది కాదని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పబ్లిక్, ప్రైవేట్, పార్ట్నర్ షిప్ పేరుతో ప్రైవేటీకరణ చేస్తామని చెప్పడం సరైనది కాదని తెలిపారు. వీటి వలన పిల్లలకు చదువు కొరకరాని, కోయగా ఉంటుందని ఆవేదన తెలిపారు ఇప్పటికైనా పాలకులు ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. అట్లాంటి ఆలోచన వెంటనే విరమించుకోవాలన్నారు. ఉన్న ప్రభుత్వ సంస్థలను అభివృద్ధి చేసి, కొత్త సంస్థలను ప్రభుత్వ రూపంలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.

## సైబర్‌క్రైమ్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

రామసముద్రం డిసెంబర్ 3ప్రభాతవార్త



సైబర్ నేరాలు క్రైమ్‌లపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎస్సై రమేష్ బాబు అన్నారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలు మేరకు మానేవారిపల్లె గ్రామంలో బుధవారం పర్యటించి స్థానికులతో నేరుగా ముచ్చటించి వివిధ నేరాలపై భద్రత ప్రమాణాలపై లోతైన అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న సైబర్ మోసాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అపరచితుల కాల్స్‌కు స్పందించే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామంలో ఎవరైనా అపరిచితులు సంచారం చేయడం, దొంగతనాలకు ఆస్కారం ఉంటుందని, అటువంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్‌బాబు పోలీస్ సిబ్బంది సురేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల తనిఖీ : ఎంపిడిఓ

రామసముద్రం,డిసెంబర్ 3 ప్రభాతవార్త

రామసముద్రం మండలం చొక్కాండ్ల పల్లె,మినికి గ్రామపంచాయతీలలో బుధవారం ఎంపీడీవో లతీఫ్ ఖాన్, డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ సందర్శించారు. ఈ సందర్భంగా హౌస్ టాక్స్ కలెక్షన్,ఆధార్ అండ్ మొబైల్ నెంబర్, స్వామిత్వసర్వే పనులను సానుకూలంగా పూర్తిచేయాలన్నారు ప్రజలు ఫోన్ నంబర్లు, ఆధార్ నంబర్లు సేకరించి స్వర్ణ పంచాయతీ లో అప్ డేట్ చేయాలని, గ్రామాల్లో ఇంటి పన్నుల సేకరణ వేగవంతం చేయాలని గార్బేజ్ కలెక్షన్ ఐ వి ఆర్ ఎస్ కాల్స్ మెరుగు పరచాలని కాల్స్ పిర్యాదులకు సమయానికి స్పందించాలని పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయం సిబ్బంది ఆదేశించారు .మినికి గ్రామపంచాయతీలోని చెత్త నుండి సంపద తయారి కేంద్రాన్ని పరిశీలించి కార్మికులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్ పంచాయతీ కార్యదర్శులు భాను మూర్తి బిఆర్ ప్రకాష్, సచివాలయం సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం రూ13,10,890.

తంబళ్లపల్లె డిసెంబర్ 3 ప్రభాతవార్త ః

మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండ శివాలయం హుండీ ఆదాయం రూ 13,10,890 లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో మునిరాజా, రికార్డు అసిస్టెంట్ కొండ కిట్ట లు తెలిపారు. బుధవారం ఉదయం టిడిపి నాయకులు ఉత్తమ రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, పురుషోత్తం, వీరాంజనేయులు, సుధాకర్ రెడ్డి, వెంకటరమణ, వెంకట్ రెడ్డి మరియు భక్తుల సమక్షంలో ఆలయ ప్రధాన హుండీ లెక్కించగా రూ 13,10,890 లక్షల ఆదాయం వచ్చినట్టు చెప్పారు. తొలుత స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వామిలు నిర్వహించారు.

## ఆందోళనను జయప్రదం చేయండి

పులివెందుల డిసెంబర్ 3 ప్రభాతవార్త :



అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని 12వ తేదీ కడప కలెక్టరేట్ వద్ద జరుగు ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి లక్ష్మీదేవి, ఆర్ లక్ష్మీదేవి పులివెందుల ప్రాజెక్టు కార్యదర్శి సి .సలీమాలు తెలిపారు. బుధవారం పులివెందులలోని గఫూర్ డ్రైవింగ్ స్కూల్ వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి బి లక్ష్మీదేవి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి కార్మికులు అనేక రకాల కష్టాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వేతనాల పెంపు తదితర సమస్యల మీద 12వ తేదీ కడప కలెక్టరేట్ వద్ద జరుగు ఆందోళన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం

సిద్ధవటం డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని ప్రతి రైతు సేవ కేంద్రం పరిధిలో రైతన్న మీకోసం వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ ఈరోజు టక్కోలు రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వహించారు. మండలంలో ఎక్కువగా వరి పంటను సాగు చేస్తున్నారు. కాబట్టి వరిలో ఎక్కువ దిగుబడులు సాధించాలంటే మంచి రకాలను అదేవిధంగా మంచి మెలకువలను పాటించి అధిక దిగుబడులు సాధించాలని రైతు సోదరులకు తెలిపారు. అంతేకాకుండా గరిష్టంగా జీవిఏను కూడా పెంచాలన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రతి రైతు పండించే పంటలు గిట్టుబాటు ధర ఉండే విధంగా సాగు చేసేందుకు అధికారులు రైతన్న మీకోసం అనే కార్యక్రమం ప్రవేశపెట్టారని ఉద్యాన శాఖ హార్టికల్చర్ ద్వారా ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేస్తే రైతులకు గిట్టుబాటు ధర వస్తుందని ప్రతి రైతు పంటలు సాగు చేయాలని తెలిపారు పార్లమెంట్ కార్యదర్శి నాగమణిరెడ్డి రైతులకు సూచించడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే. రమేష్ రెడ్డి, రైతుసేవకేంద్ర సిబ్బంది జైపాల్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నివేశ స్థలాల కోసం ఎమ్మెల్యేను కలిసిన కార్యదర్శులు

పీలేరు డిసెంబర్ 3 ప్రభాతవార్త :

తమకూ ఇంటి స్థలాలు కేటాయించాలని పీలేరు నియోజకవర్గ పరిధిలో పని చేసే పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. బుధవారం రాత్రి ఎమ్మెల్యేలు అతని నివాసంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు కలిశారు. ఈ సందర్భంగా వారు తమకు ఎన్జీవో సంఘం కింద ఒక్కొక్కరికి కనీసం 5 సెంట్లు వంతున నివేశి స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ మదనపల్లి జిల్లా అయిన వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఇందుకు పిలేరు నియోజకవర్గంలో పనిచేస్తున్న అన్ని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేస్తూ, హర్షం వ్యక్తం చేశారు.

## టీడీపీ పార్టీ ప్రతిష్ఠానికి కలిసికట్టుగా కృషి చేద్దాం

చిన్నమండెం డిశంబర్ 03 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయి నుండి పటిష్టం కోసం కలిసికట్టుగా పనిచేసుకుందామని మండల టిడిపి అధ్యక్షుడు మోగిరెడ్డప్ప అన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశానుసారం బుధవారం చాకిబండ గ్రామపంచాయతీలో గ్రామ స్థాయి టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి సమావేశమైన రెడ్డప్ప గ్రామాలలో వర్గ విభేదాలు లేకుండా పార్టీ పటిష్టత కోసం కలిసి పని చేద్దామని సూచించారు అలాగే న్యాయబద్ధంగా ఉన్న సమస్యల ఏమైనా ఉంటే మంత్రి దుష్టితి తీసుకువెళ్లి న్యాయం జరిగే దానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కేవీ పల్లె డిసెంబర్ 3 ప్రభాతవార్త:

స్క్రబ్ టైఫస్ వ్యాధి పై గ్రామీణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేడికుర్తి పీ. హెచ్. సి.ప్రధాన వైద్యులు డాక్టర్ కావ్యగంధ అన్నారు.మండల కేంద్రంలోని కలికిరి 3 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమమును డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ తో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కావ్యగంధ మాట్లాడుచు స్థానిక స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్క్రబ్ టైఫస్ అనేది ఒక చిగ్గర్ అనే చిన్న పురుగు కాటు వల్ల వచ్చే ఇన్ఫెక్షన్. ఇది సాధారణంగా పొలాలు, గడ్డి, పొదలు, పశువుల కాటిళ్లు వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుంది. కాటు వేసిన చోట నల్ల మచ్చ (ఎస్కార్) ఏర్పడుతుంది మరియు తీవ్రమైన జ్వరం వస్తుంది.ఈ వ్యాధి లక్షణాలు 5 రోజులకంటే ఎక్కువగా జ్వరం ఉండుట. శరీరంపై నల్ల మచ్చలు ఏర్పడుతాయి.తలనొప్పి, శరీర నొప్పులు ఉంటాయి. ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, బలహీనత, అలసిపోవడం. ఈ వ్యాధి వల్ల ఊపిరి తిత్తులు, కిడ్నీ, మెదడు పనిచేయడం లో మందకోడి గా ఉంటాయి. ఈ కార్యక్రమం లో ఎమ్. ఎల్. హెచ్. పీ. నాగరాని, సీనియర్ ఏ. ఎన్. ఎమ్. నఫీసా, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం

బ్రహ్మంగారిమఠం డిసెంబర్ 03 ప్రభాతవార్త



రాష్ట్రంలోని మత్స్యకారుల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయమని మత్స్యకారుల కళ్ళల్లో ఆనందం చూడడమే మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని ఆ దిశగా మా కూటమి ప్రభుత్వం మత్స్యకారుల కోసం వారి సంక్షేమం కోసం అనేక పథకాలను అమలుపరుస్తుందని అందులో భాగంగానే బుధవారం బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 12 లక్షల చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుందని వీటి ద్వారా స్థానికంగా ఉన్నటువంటి మత్స్యకారులకు ఉపాధిని అందించేందుకు తోడ్పాటు ఇస్తుందని మత్స్యకారులు వీటిని సమృద్ధిగా పెంచుకొని వారి యొక్క ఆర్థిక ఉన్నతికి తోడ్పడే విధంగా ఈ పథకాలను ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ సుస్మిత ఎఫ్.డి.ఓ బాలరాజు ఏఈఈ నాగేశ్వరరావు ఎంపీపీ వీరనారాయణరెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి,మండల సీనియర్ నాయకులు ఎస్ ఆర్ శ్రీనివాసుల రెడ్డి, వెల్లటూరు సాంబశివరెడ్డి, బోలా శ్రీనివాసులు, పూజ శివయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మత్స్యకారులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

కలసపాడు, డిసెంబర్ 3 ప్రభాతవార్త:

రైతున్న మీకోసం బాగంగా బుధవారం లింగారెడ్డిపల్లిలో వర్కుషాపు సమావేశం జరిగింది. దీనిలో ప్రధానంగా వయ్యాసాయ, ఉద్యాన పంటల దిగుబడి పెంచుటకు, రైతునూ రాజు చేయుటకు 5 సూత్రాలు ప్రభుత్వ సూచనలు మేరకు మండల వయ్యాసాయ అధికారి విజయకుమార్ నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసీసింగ్, ప్రభుత్వ మద్దతు వంటి అంశాలను రైతులకు వివరించి, ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, జెడ ఏ పీ సీఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుల్లివీడు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం

పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:

మండలంలోని పుల్లివీడు గ్రామంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేలు నియోజక వర్గ సమన్వయ కర్త రితీష్‌రెడ్డి, సింగల్విండో అధ్యక్షులు కృష్ణరెడ్డి, స్థానిక సర్పంచ్ రఘురామి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడి మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ పంచ సూత్రాలని ప్రవేశపెట్టిందని ఇందులో భాగంగా ప్రతి ఎకరాకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు అధిక ప్రాధాన్యత, సాగుకు టెక్నాలజీ జోడింపు, ఫుడ్ ప్రాసెసింగ్ కు అధిక ప్రాధాన్యత, రైతులు పండించే వివిధ రకాల పంటల ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించడం ప్రాధాన్యతగా తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రాల సిబ్బంది, గురుమహేశ్వరి, రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

పులివెందుల, డిసెంబర్ 3 ప్రభాతవార్త :

ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలి అని విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రసన్న అన్నారు. బుధవారం పులివెందులలోనున్న ఆహారవిజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు "రైతన్నా మీ కోసం కార్యక్రమం" సందర్భంగా లింగాల మండలంలోని ఖిఇప్పట్ల రైతు సేవా కేంద్రం ను సందర్శించారుఖి. ఈ కార్యక్రమంలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రసన్న మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ పథకాలు విచ్చేసిన విద్యార్థులకు, రైతులకు వివరించారు. రైతు సేవా కేంద్రం యొక్క కార్యకలాపా లను విచ్చేసిన విద్యార్థులకు, రైతులకు వివరించారు. లింగాల ఇంచార్జ్ ఏపీ.సీ.ఎన్.ఎం జయనాయక్ ద్రవ జీవామృతం తయారు చేయు విధానం ప్రదర్శన చేసి విద్యార్థులకు రైతులకు వివరించారు.ఈ ద్రవ జీవామృతం శెనగ పంటల్లో పురుగు నివారణ కోసం ఉపయోగించు విధానం వివరించారు. ఈ "రైతన్నా మీ కోసం" కార్యక్రమంలో కళాశాల స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, అధ్యాపకురాలు డాక్టర్ జయమ్మ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## భగవద్గీత పఠనంలో ప్రధమ స్థానం

వేంపల్లె: డిసెంబర్ 03 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి భగవద్గీత పఠన పోటీల్లో స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థినికి ప్రథమ స్థానం లభించింది. దీంతో ఆ పాఠశాల కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శివ దర్శనానంద స్పిరిచ్యువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ పాఠశాల నుంచి హిమసాయి స్నిగ్ధ అత్యుత్తమ ప్రతిభతో మొదటి స్థానం దక్కిందన్నారు. అలాగే ఆ ట్రస్ట్ తరుపున రూ. 10 వేలు నగదు, గోల్డ్ మెడల్, ప్రశంస పత్రం, జ్ఞాపిక ప్రదానం చేశారన్నారు. ఈ ప్రతిభ తమ పాఠశాలకే గర్వ కారణం అని, పాఠశాల తరుపున నగదు, ప్రశంస పత్రం, జ్ఞాపికను అందజేశామన్నారు. అలాగే పాఠశాల డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డితో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని ని అభినందించారు.

## అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

వేంపల్లె డిసెంబర్ 03 (ప్రభాతవార్త)



వేంపల్లె పట్టణంలోని వాసవి కళ్యాణ మండపం వద్ద రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు స్వాములు రామ్మోహన్ స్వామి, కొండయ్య స్వామి, శీను స్వామి, వెంకట సుబ్బయ్య స్వామి, నాగార్జున స్వామి, బాబు స్వామి తదితర గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం ఎమ్మెల్సీ అగ్ని హోమం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనం తరం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అయ్యప్ప స్వామి కి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులతో పాటు మాజీ ఎంపిటిసి జీవి. రమణ, వృషబాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చెర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి, పోతిరెడ్డి చంద్రాయుడు, ఆర్ వి రమేష్, జయశంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## టిడిపి సంబరాలు

మదనపల్లె, డిసెంబర్ 3 ప్రభాతవార్త :

మదనపల్లె జిల్లా ప్రకటనపై పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్టలో బుధవారం టిడిపి నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. ఈ సంబరాలకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సదర్భంగా సిఎం నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ క ళ్యాన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ గతంలో వైకాపా పాలకులు మదనపల్లెని పూర్తిగా విస్మరించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సిఎం చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మదనపల్లెను జిల్లాగా ప్రకటించడం జరిగిందన్నారు.

## ఉపాధిలో పనుల గుర్తింపు చేపట్టాలి



దువ్వూరు, డిసెంబర్ 04, ప్రభాతవార్త:

మండల పరిధిలో 23 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనులలో భాగంగా 2026-27వ సంవత్సరానికి పనుల గుర్తింపు కార్యక్రమాన్ని చేపట్టాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. పనులు గుర్తించిన వెంటనే వాటి ప్రణాళికలు తయారు చేసి గ్రామ పంచాయితీ ఆమోదం పొంది ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత కోసం వారి ఇళ్ల దగ్గర ఇంకుడు గుంతలు తీసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. అలాగే కంపోస్ట్ ఫిట్ గుర్తింపు చేయాలన్నారు. ప్రతి ఒక ఉపాధి హామీ శ్రామికునికి ఈ కేవైసీ పూర్తి చేయించాలన్నారు. త్వరలో సోషల్ ఆడిట్ జరిగే అవకాశం ఉన్నందున రికార్డుల సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ సమీక్షలో ఏపీఓ లక్ష్మీ నారాయణ, ఈసీ ఇందిరా ప్రియాంక, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన ఎన్‌జీవో సంఘం నేతలు

కలికిరి, డిసెంబరు 3, ప్రభాతవార్త:

పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని బుధవారం నగరిపల్లెలోని ఆయన స్వగృహంలో ఎన్‌జీవో సంఘం నేతలు కలిశారు. ఈ సందర్భంగా వారు సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఎన్‌జీవో సంఘం నేతలకు 5 సెంట్లు భూమి ఇవ్వాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ అధికారులతో చర్చించి స్థలం మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీవో సంఘం నేతలు అశోక్, వాసనూరి గంగాదేవి, దేవేంద్ర, తిమ్మారెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, సిగబతుల్లా, గోపి తదితరులు పాల్గొన్నారు.

## కడప పోక్సో కోర్టులో చారిత్రాత్మక తీర్పు

కడప క్రైం, డిసెంబరు 3, ప్రభాతవార్త:

కడప టౌన్‌కు చెందిన గాలి రాంప్రసాద్‌రెడ్డి అలియాస్ ప్రసాద్‌రెడ్డి తిరుపతి-నిజామాబాద్ రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలులో 8 సంవత్సరాల బాలికపై లైంగిక దాడికి 2019 జనవరి 27 పాల్పడిన కేసులో ముద్దాయికి కడప పోక్సో కోర్టు చారిత్రాత్మక తీర్పునిచ్చింది. నిందితుడికి జీవిత ఖైదు మరియు రూ.10వేలు జరిమానాను కడప పోక్సో కోర్టు జడ్జీ సి.ప్రవీణ్‌కుమార్ విధిస్తూ తీర్పును బుధవారం వెలువరించారు. అలాగే గుంతకల్ డీఆర్ఎం (డివిజనల్ రైల్వే మేనేజర్)కు రూ.10.50లక్షలు బాధితురాలైన బాలికకు పరిహారంగా చెల్లించాలని ఆదేశించింది. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన హెడ్ కానిస్టేబుల్ ఎం.నాగరాజు నాయక్, కడప రైల్వే పోలీసు స్టేషన్‌కు చెందిన వారు నిందితుడికి శిక్ష పడడంలో ముఖ్యపాత్ర పోషించారు.

## మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు



కడప క్రైం, డిసెంబరు 3, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో పోలీసు అధికారులు, సిబ్బంది బుధవారం మహిళా భద్రత(ఉమెన్ సేఫ్టీ)పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో విద్యార్థినిలకు బాలికల రక్షణ, సమాజంలో మహిళల భద్రత, మరియు పోక్సో (పీఓసీఎస్ఓ) చట్టం ప్రాముఖ్యత గురించి వివరించారు. బాలికలు ఎదుర్కొంటున్న మానసిక శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించారు. సైబర్ క్రైం, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ భద్రత తదితర వాటిపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో జరిగే బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై వారికి ఉదాహరణలతో వివరించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. డయల్ 100/112(అత్యవసర సహాయం), చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ), గృహహింస 181, మహిళల వేధింపులు 1091, సైబర్ నేరాల టోల్‌ఫ్రీ 1930, సైబర్ మిత్ర నంబర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గుంతలు పడిన రోడ్లు - ఇబ్బందులలో ప్రజలు

బద్వేల్ రూరల్, డిసెంబర్ 3 ,ప్రభాతవార్త

బద్వేల్ మండలంలోని చింతలచెరువు గ్రామంలో రోడ్లు గుంతలుగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాక ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఈ గుంతలు కనపడక అనేకమంది ప్రజలు కిందపడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అంతే కాకుండా పలువురు వాహనదారులు ఈ గుంటలో కనపడక కింద పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఏర్పడిన బురదతో ఓ వైపు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు గుంటల కారణంగా కూడా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తమను తమ గ్రామానికి రోడ్డును మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

గాలివీడు, డిసెంబర్ 3(ప్రభాతవార్త):

మండలంలోని నాలుగు పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు అకడమిక్ ఇన్‌స్ట్రక్చర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు పి.నాగరాజు, వి.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాండ్లపల్లి హైస్కూల్, నూలివీడు హైస్కూల్, తూముకుంట హైస్కూల్, చావిడిపల్లి మోడల్ ప్రైమరీ స్కూళ్లకు ఒక్కొక్క ఎస్జీటీ పోస్టు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు గౌరవవేతనంగా నెలకు రూ.10 వేలు చొప్పున అందించనున్నారు. ఈ పోస్టుల సేవా కాలం 08.12.2025 నుంచి 07.05.2026 వరకు ఉండనుంది. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను పూర్తిగా పూరించి, ఈ నెల 5వ తేదీ సాయంత్రంలోపు గాలివీడు మండల విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు.


**పొరుగు సేవల ఉద్యోగ ప్రకటన**

కడప జిల్లా నందు పొరుగు సేవల పద్ధతిలో పనిచేయుటకు ఈ కింద తెలిపిన సిబ్బంది కావలెను.

1) 132 KVSS Lingala
High skilled : Diploma in Electrical Engineering, Roster: OC.
2) 132 KVSS Balapanur
High Skilled : Diploma in Electrical Engineering Roster: OC (PH(W)(VH)
3) 132 KVSS BCL
SKILLED : ITI Electrical Roster: Bc-E (W)
4). 132 KVSS DUVVUR, Skilled : ITI ELECTRICAL Roster : OC (W)

నిబంధనలు: 1 వయస్సు 18 నుండి 35 సంవత్సరములు (ప్రకటనతేదీ దినము వరకు )
2. అభ్యర్థులను పూర్తిగా మెరిట్ ఆధారంగా తీసుకొనబడును
3). అభ్యర్థులను మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా ప్రాతిపదికన ప్రాధాన్యత క్రమంలో పరిగణించబడును
4). అభ్యర్థులు 132 కెవి విద్యుత్ ఉపకేంద్రము నందు ఏ మేరకు విధులు నిర్వర్తించగలరు అన్న నిర్ణయం తీసుకొనుటకు మరియు వారిని ఎంపిక చేయుటకు లేదా తిరస్కరించుటకు గాని కాంట్రాక్టర్ వారికి పూర్తి అధికారం ఉండును.
5). పైన తెలిపిన ఖాళీలు తాత్కాలికం మాత్రమే వాటిని భర్తీ చేయుటకు గాని, మార్పు చేయుటకు గాని పూర్తి రద్దు చేయటం గాని అధికారం ఉండును .
6). అభ్యర్థులు వారి బయోడేటా తమ ధ్రువీకరించిన విద్యార్హత పత్రాలతో పాటు ఆధార్ కార్డు తమ సంబంధిత తాసిల్దారు వారిచే 6 నెలల్లోపు జారీ చేయబడిన కుల మరియు నివాస ధ్రువీకరణ పత్రాలు జత చేయవలెను .
7) కవరు పైన ఏ ఉద్యోగమునకు ఏ విద్యుత్ ఉపకేంద్రమునకు దరఖాస్తు చేస్తున్నారో కనబరుస్తూ షీల్డ్ కవర్ ద్వారా మేనేజింగ్ డైరెక్టర్, SN Constructions, D.No: 38/172-3-124 pratap co-operative colony,Buddayapalli, kadapa 516002.

15-12-2025 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపల దరఖాస్తులు చేరవలెను సమయం దాటి వచ్చిన వాటినీ ఎటువంటి పరిస్థితిలో స్వీకరించబడవు.

ముఖ్య గమనిక: సర్టిఫికెట్లు జతపరచని, పై నిబంధనలు పాటించని వారి దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లో స్వీకరించబడవు.

మేనేజింగ్ డైరెక్టర్,
SN Constructions, Kadapa

## టమోటా రైతుల సమస్యలపై చర్చ



చిన్నమండెం డిసెంబర్ 03 ప్రభాతవార్త:

మండలంలోని కలిబండ గ్రామంలో గ్రామసమాఖ్య నందు ఎస్ ఈ ఆర్ పీ ఆఫీస్ నుండి మూర్తి, ఏపిఐసిటిఓ కన్సల్టెంట్ బాలకృష్ణ డీఆర్డీఏ డీపీఎం గంగార్జునల ఆధ్వర్యంలో టమోటో రైతులతో మరియు మహిళా సంఘ సభ్యులతో టమోటో ప్రాసెసింగ్ యూనిట్స్ వలన ఎదుర్కొంటున్న సమస్యలు పైన చర్చించడం జరిగింది. టమోటో సాసులు మరియు పికిల్స్ తయారు చేయుట గురించి ఇంకను వేల్యూ ఆడిషన్ పైన చర్చించి ట్రేడింగ్ ప్రాసెసింగ్ పైన రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా సభ్యులు మరియు టమోటా రైతులు సీసీలు నాగరాజు, రెడ్డెన్న విఏఏ ఆంజనేయులు ప్రజలు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ

చిన్నమండెం డిశంబర్ 03 ప్రభాతవార్త:



మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఆదినారాయణ బుధవారం చిన్నమండెం1 గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు, ఉద్యోగుల హాజరును పరిశీలించారు. సర్వేలను సకాలంలో పూర్తి చేయాలనీ సిబ్బంది కి ఆదేశించారు. అనంతరం ఇంటింటి వద్ద చెత్త సేకరణ ను పరిశీలించారు. పారిశుధ్య చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వృద్దుడు మృతి

మదనపల్లె క్రైమ్ డిసెంబర్ 3 ప్రభాతవార్త.



మదనపల్లి మండలం, కొత్తపల్లి వద్ద గుర్తు తెలియని వృద్ధిడి మృతదేహం లభ్యమైనట్లు తాలూక ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. మండలంలోని కొత్తపల్లి పంచాయతీ, చెంబకూరు రోడ్డులో 70 సంవత్సరాలు పైబడి ఉన్న ఓ గుర్తు తెలియని వృద్ధుడు బుధవారం చనిపోయాడు. గ్రామస్తులు గుర్తించి, తాలూకా పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించామన్నారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని, ఆచూకి తెలిసిన వారు తాలూకా పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

## వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకే పంచసూత్రాలు

లక్కిరెడ్డిపల్లి ; నవంబర్ 03, ప్రభాతవార్త



రైతులు సాగును లాభసాటిగా మార్చేందుకు పంచ సూత్రాలు తప్పనిసరి అవసరమని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ పేర్కొన్నారు బుధవారం స్థానిక రైతు సేవా కేంద్రంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి రైతు లాభసాటిగా పంటలు సాగు చేసేందుకు పంచ సూత్రాలను అమలు చేశారన్నారు. దానికి ప్రతి రైతు అనుగుణంగా మంచి లాభసాటి కావాలంటే ఆ పంచ సూత్రాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రకృతి వ్యవసాయంలో ఏ రాష్ట్రం ముందుంటుందో ఆ రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుంది. ఆధునిక విజ్ఞానాన్ని మీకు అందుబాటులో ఉంచుతాం ప్రతి ఏకరాకు నీరు ఇవ్వాలన్నదే నా సంకల్పం మండల వ్యవసాయ అధికారి రాజకుమారి రైతులు పాల్గొన్నారు.

## 7న థిల్లానా ప్రతిభా అవార్డుల ప్రదానం

మదనపల్లె క్రైమ్ డిసెంబర్ 3 ప్రభాతవార్త.

వివిధ కళా రంగాలలో అసాధారణ ప్రతిభ కనబరుస్తున్న గురువులు, విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో థిల్లానా ప్రతిష్టాత్మక అవార్డులను ఈనెల 7న అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. డాన్స్, సింగింగ్, ఆర్ట్, సామాజిక సేవ వంటి నాలుగు ప్రధాన విభాగాలలో ఈ అవార్డులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 7వ తేదీ ఆదివారం నిర్వహించబడుతుందని థిల్లానా కమిటీ ప్రకటించింది. ప్రతిభావంతులైన కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిటీ సభ్యులు కోరారు. అవార్డుల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవడానికి డిసెంబర్ 5వ తేదీన తుది గడువుగా నిర్ణయించబడిందన్నారు. పాల్గొనదలుచుకున్నవారు వెంటనే థిల్లానా సభ్యులను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దిలీప్, సంయుక్త కార్యదర్శి నాగరాజ్, క్రియేటివ్ డైరెక్టర్ పునీత్, కోశాధికారి జస్వంత్‌లు పాల్గొన్నారు.

## ఎస్.టి.యు మండల అధ్యక్షుడుగా ఏ.యసనుల్లా

తంబళ్లపల్లె డిసెంబర్ 3 ప్రభాతవార్త ః



మండల ఎస్.టి.యు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడిగా ఏ.అసనుల్లా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా నాయకులు వై.సాంబశివ తెలిపారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో జరిగిన మండల ఎస్.టి.యు ఎన్నికలలో అధ్యక్షుడుగా యసనుల్లా, గౌరవ అధ్యక్షుడిగా పి. సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా డి.వెంకట నరసప్ప, కోశాధికారిగా డి.పవన్ కుమార్ రెడ్డి, సి.పి.ఎస్ కార్యదర్శిగా ఎస్.నాగరాజు, ఉపాధ్యక్షులుగా డి.వెంకట్ కుమార్, యుగంధర్, మహిళా కార్యదర్శిగా ఎం.పద్మారాణి, జిల్లా సభ్యులుగా ఆర్.రమేష్ రెడ్డి, వై.సాంబశివ, డి. కృష్ణయ్య, ఎం.వెంకటరమణ, జి.చంద్రశేఖర్, కె.రెడ్డెప్పరెడ్డి, సి.ఈశ్వర్ రెడ్డి, డి.మోహన్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని నూతన కార్యవర్గం చేత జిల్లా నాయకుడు వై.సాంబశివ ప్రమాణం చేశారు.

## సీఎం రైతన్నా మీకోసంలో పాల్గొన్న రైతులు

రామసముద్రం,డిసెంబర్3 ప్రభాతవార్త



రామసముద్రం మండలం చంబకూరు గ్రామపంచాయతీ కేంద్రంలోని రైతుసేవా కేంద్రంలో బుధవారం వ్యవసాయ అధికారి అహ్మద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతన్న మీకోసం ప్రజావేదిక లైవ్ టెలికాన్ఫెరెన్స్ కార్యక్రమంలో రైతన్నలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు పంట మార్పిడి ద్వారా లాభసాటి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, భూసార పరీక్షలు, సాంకేతిక పద్ధతి ద్వారా వ్యవసాయం చేయడం, ప్రభుత్వం రైతులకు వ్యవసాయానికి అందిస్తున్న పరికరాలు, వ్యవసాయ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం కల్పించారు. అలాగే రైతుల సమస్యలకు ప్రణాళికలు రూపొందించి ఉన్నత అధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది చందన, అనూష,రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

బద్వేలు, డిసెంబర్ 3, ప్రభాతవార్త



ఈనెల 6 ,7 తేదీలలో కడపలో జరగబోయే మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్ మాట్లాడుతూ నేతలు కడప రాయలసీమ అభివృద్ధిని విస్మరిస్తే చరిత్ర హీనులుగా మారతారని అన్నారు. విభజన చట్టంలోని హామీల ప్రకారం 2014లో ఆరోజు జరిగిన ఒప్పందం ప్రకారం రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కడప జిల్లా ఒక సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని చెప్పి పారిశ్రామిక వాడగా అభివృద్ధి చేస్తామని చెప్పి ఆ రకంగా ఆర్థిక వనరులను పెంచుతామని చెప్పి ఈరోజుటికి కూడా వాటిని అమలు చేయకపోగా మరో రకంగా ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ప్రైవేట్ పరం చేయడానికి ఎలా మనసు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. సంపదను సృష్టించడం అంటే ఇదేనా అని అన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ ప్రధాన కార్యదర్శి దింపకల్ బట్టాచార్య విశిష్టాధితులు ప్రసాద్ కేంద్ర సభ్యులు శంకర్ పలువురు హాజరుకానున్నట్లు తెలిపారు.

## నేను ప్రజాదర్బార్

ప్రొద్దుటూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు టిడిపి కార్యాలయంలో గురువారం ప్రజల నుండి వినదులు స్వీకరించేందుకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లుఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వంకు నేరుగా ప్రజల నుండి వినతులను స్వీకరిస్తామన్నారు ప్రజలు తమ సమస్యలను విజ్ఞప్తులను నేరుగా తనను కలిసి తెలియజేయాలని కోరారు ఈ అవకాశాన్ని ప్రొద్దుటూరు నియోజకవర్గం ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని వారి సమస్యల పరిష్కారానికి అడుగులు వేయాలని కోరారు.

## ఆస్తిని కబ్జా చేస్తున్నారని తాసిల్దార్‌కు ఫిర్యాదు

రైల్వేకోడూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త



పట్టణంలోని లక్ష్మీ ప్యారడైజ్ థియేటర్‌ను, కాళీ జాగాను కొంతమంది కబ్జా చేస ఇబ్బందులు పెడుతున్నారని థియేటర్ ఆకుల ఆదిలక్ష్మి, కుమారుడు ఆకుల గిరీష్ బుధవారం స్థానిక తహసిల్దార్ అమర్నాథ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు తాసిల్దారుతో మాట్లాడుతూ తమ ఆధీనంలో కొనసాగుతున్న ఉన్న సినిమా హాలును కొంతమంది ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తహసిల్దార్ వద్ద వాపోయారు. ఆస్తికి సంబంధించిన వారసులేవరు లేకుండా దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని, అరే స్టేషన్లో చెల్లుబాటు కాదని వారు తెలిపారు. జిల్లా ఎస్పీకి రైల్వేకోడూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన స్థలమని, డాక్యుమెంట్లు పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

## అసంపూర్తి ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

పెద్దమండెం డిసెంబర్ 3 ప్రభాతవార్త



బుధవారం మండలంలోని పెద్దమండెం పంచాయతీ వడ్డేపల్లిలో అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తిచయాలని హౌసింగ్ పీడీ రమేష్ రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. పనులు పూర్తి చేసిన వెంటనే బిల్లులు తమ ఖాతాలో సత్వరమే జమయితాయని అందుకు లబ్ధిదారులు వరిత్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అదనంగా 50 వేల నుండి 75 వేల రూపాయలు అదనంగా చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ వెంకటరెడ్డి ఎఇ అక్రమ్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీని రూ.50 వేలకు పెంచాలి

పీలేరు డిసెంబర్ 3 ప్రభాతవార్త:



ఎల్ఐసి బ్రాంచ్ కార్యవర్గంతో అతిథులు

జీవిత బీమా సంస్థలో పనిచేస్తున్న ఏజెంట్స్ గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీని రూ. 15 వేల నుంచి రూ. 50 వేలకు పెంచాలని లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పీలేరు బికెఆర్ రెసిడెన్సీలో జీవిత బీమా సంస్థ ఏజెంట్స్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన జోనల్, డివిజన్ స్థాయి నాయకులు మాట్లాడుతూ విభిన్న వృత్తుల్లోని జీవిత బీమా సంస్థ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో వ్యయ ప్రయాసలకోర్చి పనిచేస్తున్నారని, వీరికి, వీరి కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు తగిన జీవిత భరోసా కల్పించాల్సిన బాధ్యత జీవిత బీమా సంస్థపై ఉందన్నారు. గతంలో ప్రభుత్వం జీవిత బీమా సంస్థలో పనిచేసే ఏజెంట్లకు రూ. 25000 వృత్తిపరమైన టాక్స్ విధించిందని, వృత్తిపరంగా కనీస ఆదాయం కూడా లేని ఏజెంట్లు చాలా మంది ఉన్నారని, అలాంటివారికి అది చెల్లించడం సాధ్యం కాని భారంగా పరిణమించిందన్నారు. బీమా సంస్థలో పని చేసే ఏజెంట్లను వృత్తి పన్ను భారం నుంచి మినహాయించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి ఐకమత్యం చాలా అవసరమని, అందు కోసం యూనియన్ సభ్యులందరూ సఖ్యతతో మెలగాలని పిలుపునిచ్చారు. అనంతరం లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డివిజన్ ప్రెసిడెంట్ సుబ్బారావు, కార్యదర్శి సతీష్ బాబు ఆధ్వర్యంలో పీలేరు ఎల్ఐసి బ్రాంచ్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులుగా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్ రెడ్డి, ట్రెజరర్ గా రమణ, సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పీలేరు ఎల్ఐసి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ రాధాకృష్ణ, సీనియర్ ఏజెంట్లు సంజీవరెడ్డి, చంద్రశేఖర్, కేశవ, అంజినాయుడు, ఎర్రయ్య, రవి, శివయ్య, చంద్రారెడ్డి, ధర్మాంగద రెడ్డి, సురేష్, సుభాష్, పీలేరు, మదనపల్లి, చిత్తూరు, పుత్తూరు, శ్రీకాళహస్తి, నాయుడుపేట ఎల్ఐసి బ్రాంచుల యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ పనులను పూర్తి చేయాలి

పీలేరు డిసెంబర్ 3 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న టీఎల్ వెంకటేష్

పట్టణలో మదనపల్లి రోడ్డు, చిత్తూరు రోడ్డులో చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తి కాక పట్టణ ప్రజలు వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారని యుద్ధ ప్రాతిపదికనఫ్లైఓవర్ పనులు పూర్తి కావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలో ఫ్లైఓవర్ పనులు పూర్తి కాకపోవడంతో ప్రజల జీవనోపాధి, వ్యాపారాలు, అత్యవసర సేవలు అన్నీ దెబ్బతింటున్నాయని ఆరోపించారు ఇది ప్రభుత్వ నిర్వాహక లోపానికి నిదర్శనమన్నారు. ప్రజల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అత్యవసర చర్యలు తీసుకోవాలని. కూలిన చెట్లు, పొంగి పొర్లుతున్న వాగులు-వంకలు, నిల్వ నీటితో సమస్యలు ఎదుర్కొంటున్న కాలనీలలో సహాయక చర్యలు చేపట్టాలన్నారు. వర్షాల ప్రభావంతో పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ అధికారి బృందాలను పంపి నష్టాలను అంచనా వేసి రైతులకు సరైన పరిహారం అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పీలేరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి నరసింహులు,పి.వి రమణ, శ్రీనివాసులు, బేబీ,రమణ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన టౌన్‌బ్యాంకు శతజయంతి ఉత్సవాలు

మదనపల్లె, డిసెంబర్ 3 ప్రభాతవార్త :

మదనపల్లె కో-ఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు శతజయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్‌విఆర్ కళ్యాణ మండపంలో జరిగిన శతజయంతి ఉత్సవాలకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యేలు షాజహాన్‌బాషా, ఎన్. అమరనాథ్‌రెడ్డి, నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, గురిజాల జగన్‌మోహన్, మురళీ మోహన్, ఎమ్మెల్సీ శ్రీకాంత్‌లు హాజరయ్యారు. టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్ ముఖ్య అతిధులకు ఘనస్వాగతం పలికారు. వీరిని వేధికపైకి ఛైర్మెన్ ఆహ్వానించి పుష్పగుచ్ఛం, శాలువలతో సత్కరించి జ్యోతి ప్రజ్వలనతో సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం అతిధులతో శతజయంతి ఉత్సవాల మ్యాన్‌పెస్టును విడుదల చేశారు. తొలుత ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్ మాట్లాడుతూ 1924లో గంగారపు పెద్దరెడ్డప్పరెడ్డి రూ.410లను డిపాజిట్‌తో 30మంది సభ్యులతో కో-ఆపరేటీవ్ టౌన్‌బ్యాంకును ఏర్పాటు చేశారన్నారు. అప్పటి నుంచి ప్రజాసేవలో కొనసాగుతూ వందేళ్ళకు బ్యాంకు రూ.100కోట్ల డిపాజిట్లు, రూ.120కోట్ల టర్నవర్‌తో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తూ దూసుకుపోతోందన్నారు. హాజరైన ఎమ్మెల్యేలు మాట్లాడుతూ టౌన్‌బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తూ అనతికాలంలోనే అభివృద్ధి చెందడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం తరపున టౌన్‌బ్యాంకుకు కావాల్సిన మరిన్ని



శతవార్షిక సంచికను విడుదల చేస్తున్న దృశ్యం

సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. మదనపల్లె జిల్లా అమలులోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఉంటుందని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో పికెఎం ఉడాఛైర్మెన్ డాక్టర్ సురేష్‌బాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, వైస్‌ఛైర్మెన్ భాస్కర్‌కుమార్‘(మహర్షి), డైరెక్టర్ జోలిపాలెం నరేంద్ర, రవికాంత్, సోము, పసుపుపొడి రవి, మిట్స్ ఛాన్సలర్ డాక్టర్ విజయభాస్కర్‌చౌదరి, బ్యాంకు సిఈఓ పివి.ప్రసాద్, పట్టణ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుల పట్ల దాతృత్వం చాటుకొన్న శ్రావణి

మదనపల్లె, డిసెంబర్ 3 ప్రభాతవార్త :




శ్రావణిని అభినందిస్తున్న దృశ్యం

క్యాన్సర్ బాధితులకు మానసికంగా తోడుగా నిలవాలని హెల్పింగ్‌మైండ్స్ తలపెట్టిన హేర్ డోనేషన్ కార్యక్రమంలో భాగంగా మదనపల్లెలోని శ్రీవారినగర్‌కు చెందిన శ్రావణి కేశాలను దానం చేసి దాతృత్వం చాటుకొన్నారు. ఈ సందర్భంగా హెల్పింగ్‌మైండ్స్ నిర్వాహకులు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ క్యాన్సర్ బాధితులను ఆదుకునేందుకు శ్రావణి ఏడాదిలోపు రెండవసారి కేశాలను దానం చేశారన్నారు. కేశాలను దానం చేసిన శ్రావణికి పూల మొక్క, ప్రసంశాపత్రాన్ని అందించి అభినదించడం జరిగిందన్నారు. క్యాన్సర్ బాధితులకు ఇప్పటికే ఐదుమందికి ఉచితంగా విగ్గులు అందించి దాతృత్వం చాటుకొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌మైండ్స్ సభ్యులు సునీల్, నవీన్, మదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని రోడ్లుకు మరమ్మత్తులు చేపట్టండి

### వైకాపా ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, డిసెంబర్ 3 ప్రభాతవార్త :



బురదరోడ్డును పరిశీలిస్తున్న దృశ్యం

పట్టణంలో గుంతల పడ్డ రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. బుధవారం చిత్తూరు బస్టాండు డెయిలీ మార్కెట్ వద్ద సిసిరోడ్డు వేసి క్యూరింగ్ చేసిన తరువాత బంకమట్టి రోడ్డుపై వదిలివేయడంతో వాహనదారుల, పాదచారుకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే పట్టణంలోని రోడ్లన్నీ అద్వాన్నంగా తయారయ్యాయన్నారు. రద్దీగా ఉన్న ప్రాంతాల్లో రోడ్లు మరమ్మత్తుపనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందిలేకుండా చూడాలన్నారు. రోడ్డువేసినప్పుడు క్యూరింగ్‌కోసం వేసే బంకమట్టిని పక్కకు తోసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. గత నాలుగు రోజులుగా వర్షాల వల్ల పట్టణంలో గుంతల రోడ్లతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేయాలన్నారు.

## రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శి కిరణ్

మదనపల్లె, డిసెంబర్ 3 ప్రభాతవార్త :



సన్మానిస్తున్న దృశ్యం

రైతుల సమస్యల పరిష్కారం కోసం శాయశక్తులా కృషి చేస్తానని భారతీయ జనతాపార్టీ కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓసూరి కిరణ్‌కుమార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యాలయం నందు ఆయనను ఘనంగా సన్మానించారు. మండల అధ్యక్షులు క్రిష్ణప్ప అధ్యక్షతన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి చర్యలు తీసుకొంటామన్నారు. రైతులకు రుణాలు విరివిగా ఇప్పించడంలో, గిట్టుబాటు ధర కల్పించడంలో కృషి చేస్తానన్నారు. అదే విధంగా మార్కెట్‌యార్డు అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బండిఆనంద్, బాలసుబ్రమణ్యం యాదవ్, నటరాజ్, మురళీ, అమర్‌నాథ్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

ప్రొద్దుటూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త



మండల పరిధిలోని గౌతమి మహిళా కళాశాల ఆధ్వర్యంలో ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా మూడవ రోజు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ తోపాటు జమ్మలమడుగులోని క్యాంబెల్ హాస్పిటల్ సిబ్బంది సహకారంతో గ్రామంలోని ప్రజలకు ఉచితంగా డయాబెటిక్ మరియు రక్త పోటు పరీక్షలను నిర్వహించి వాటి మీద అవగాహన కల్పిస్తూ తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే సిపిఆర్‌పై కూడా అవగాహన కల్పించి ఆకస్మాత్తుగా మనిషి ఉన్నట్టుండి స్పృహ కోల్పోవడం జరిగినప్పుడు సిపిఆర్ ప్రథమ చికిత్స చేయడం ద్వారా మనిషిని కాపాడవచ్చని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ డైరెక్టర్లు నాగూరు రవీంద్రారెడ్డి కో డైరెక్టర్ శైలూష డిప్లమా ప్రిన్సిపల్ ప్రకాష రావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ స్వరూప్ ఎమ్మెస్సార్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు సింధుజ శ్రీనివాసులు వివిధ విభాగ అధిపతులు జాబీర్ అలీ సుకుమార్ విజయమ్మ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతివ్యవసాయంపై అవగాహన

చాపాడు. డిసెంబర్ 3.ప్రభాతవార్త :

మండలపరిధిలోని పల్లవోలు, చాపాడు, ఖాదర్పల్లె, గ్రామాలలోని రైతుసేవాకేంద్రలలో బుధవారం మండలవ్యవసాయాధికారిని దేవిపద్మలత ఆధ్వర్యంలో రైతన్న మీకోసంకార్యక్రమంలోభాగంగా ప్రకృతివ్యవసాయం, పంచసూత్రాలపై రైతులకు అవగాహనకల్పించారు.ఈసందర్భంగా ప్రభుత్వ పథకాలు, పెరటి తోటలపై లైవ్ ద్వారా ముఖ్యమంత్రి సందేశం,అనంతరంవిత్తన శుద్ధి, నారు శుద్ధి చేయుటకు బీజామృతం తయారు చేయడం జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోవి,ఏ, ఎ, సురేష్, యూనిట్ ఇంచార్జ్ మహేష్,డియంఎంప్టీ, సిహెచ్ బాలయ్య, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ

ఎడ్యుకేషన్ డిసెంబర్ 3 ప్రభాతవార్త :



అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని, అందులో భాగంగానే డిసెంబర్ 21వ తేదీ మైదుకూరు పట్టణంలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాలకులు చిత్తశుద్ధి చూపించడం లేదన్నారు. పాలకుల వైఖరి వల్లే ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికలకు ముందు కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలను ఇచ్చారని, ఇప్పుడు హామీల అమలులో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. అందులో భాగంగానే డిసెంబర్ 21వ తేదీ మైదుకూరులో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తున్నామని, ఈ సభకు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీరాజా, జి.వి.రమణ లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. విద్యారంగంపై, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించి, ఉద్యమ కార్యాచరణను రూపొందించే ఈ సమావేశంలో ఉపాధ్యాయ లోకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు బాలజోజి, బి.ప్రసన్నలక్ష్మి వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## క్లైమ్ చేయని డిపాజిట్లపై ఖాతాదారులకు అవగాహన

ఒంటిమిట్ట డిసెంబర్ 03( ప్రభాత వార్త)



మండల కేంద్రమైన ఒంటిమిట్ట స్టేట్ బ్యాంక్ నందు బ్రాంచ్ మేనేజర్ మన్సూరు. హసీనా బేగం నేతృత్వంలో సిబ్బంది క్లైయిమ్ చెయ్యని డిపాజిట్లపై బుధవారము వినియోగదారులకు అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ అసిస్టెంట్ మేనేజర్ (అకౌంటెంట్) శ్రీధర్, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ నాగమనయ్య వినియోగదారులతో మాట్లాడుతూ స్టేట్ బ్యాంకు వారు అందించే ప్రయోజనాలను, పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. గడిచిన 10 సంవత్సరాల పైబడి క్లైమ్ చేయని వినియోగించని డిపాజిటర్ల ఖాతాలో ఉన్న డబ్బు ఉపసంహరణ చేసుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సువర్ణ అవకాశాన్ని కల్పించిందని కావున వినియోగదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ ఆవరణలో ఏర్పాటుచేసిన వినియోగదారుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో బ్యాంకు సిబ్బంది, క్యాషియర్ బాలాజీ, వెంకటరమణ, మురళి, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి 40 వేలు అందజేత

తొండూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త :



గ్రామంలోని పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పట్ల పూర్వ విద్యార్థులు చిత్తశుద్ధితో ముందుకు వచ్చారు. ఇటీవల 1997-1998 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో ప్రోగు చేసిన రూ.40,000 చెక్కును బుధవారం రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెవి సుబ్బారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా 1997-1998 బ్యాచ్ కు చెందిన బూచుపల్లి చిన్న నారాయణరెడ్డి, వెటర్నరీ డాక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ తరహా సేవా మనసుతో పాఠశాల అభివృద్ధి వేగంగా సాగుతుంది, అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుప్పం వెంకటరమణాచారి, మునయ్య, కవిత, ప్రభావతి, సూర్యగంగిరెడ్డి, వినీలా, భాగ్య, విజయలక్ష్మి, లు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గాలివీడు, డిసెంబర్ 3(ప్రభాతవార్త):



రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పూలికుంట సర్పంచ్ పార్థసారథిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ముఖ్యమంత్రి రైతన్న మీకోసం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు పూలికుంట రైతు సేవా కార్యాలయంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని అందులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం మిగిలిన వారికి 90 శాతం సబ్సిడీతో డ్రిప్పు స్పిన్ కలర్లు అందిస్తూ సూక్ష్మ బిందు సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ సహాయకుడు వినోద్ కుమార్, టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, కొండారెడ్డి, గోపాలయ్య, డీలర్లు రెడ్డప్పరెడ్డి, టోపీవలి, ఎఫ్ఏలు మహేశ్వరరెడ్డి, వీరాంజనేయులు, పట్టు, ప్రకృతి వ్య వసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## 6న మల్లయ్య కొండ ఆదాయ వనరుల వేలం పాట

తంబళ్లపల్లె డిసెంబర్ 3 ప్రభాతవార్త ః

మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండ ఆదాయ వనరుల వేలం పాటలు ఈనెల ఆరవ తేదీన కొండపై దేవస్థానం వద్ద నిర్వహించినట్లు ఈవో ఎద్దుల మునిరాజా, రికార్డ్ అసిస్టెంట్ కొండ కిట్టలు ఓ ప్రకటనలో తెలిపారు. మల్లయ్య కొండ మల్లికార్జున స్వామి దేవస్థానం కు చెందిన ఆదాయ వనరులు 1.2.2026 నుండి 31.1.2027 ఏడాది వరకు తలనీలాలు పోగు చేసుకునే హక్కు, వాహనములు పార్కింగ్, గౌరమ్మ గుడి వద్ద పూజ సామాగ్రి సేకరణ హక్కు, వెలుగు మల్లమ్మ గుడి వద్ద పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు, వీరన్నగెవిల వద్ద పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు, కొండపై పూజా సామాగ్రి,అంగడి నిర్వహణ అమ్ముకునే హక్కు, కొబ్బరి చిప్పలు సేకరణ హక్కు కు దేవస్థానం వద్ద పాదరక్షలు భద్రపరిచే రుసుము వసూలు చేసుకునే హక్కు 14.2.2026 నుండి 16.2.2026 తేదీ వరకు వేలంపాటకు తగిన డిపాజిట్ చెల్లించాలన్నారు. ఆసక్తిగల పాటదారులు వేలం పాటలలో పాల్గొనాలని ఈవో ఓ ప్రకటనలో తెలిపారు.

# మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన కొలిశెట్టి నాగరాజ

### బైక్ ర్యాలీతో మార్కెట్ యార్డ్ కు చేరుకున్న కొలిశెట్టి నాగరాజ బృందం





**బద్వేల్ అర్బన్ డిసెంబర్ 03 ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికలకు ముందే ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం ఆర్యవైశ్యుల అభివృద్ధికి పాటు పడతామని ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రంలో అన్ని శాఖలలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని టిడిపి జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కనమర్లపూటి శ్రీరామచంద్ర వరప్రసాద్, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వీ సుబ్బారావు, ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య,టిడిపి సీనియర్ నాయకులు సింగంపల్లి శివయ్య స్వామి, భూపాలం నాగరాజారావు తో పాటు పలువురు నాయకులు అన్నారు, బుధవారం ఆర్యవైశ్య ప్రముఖులు కొలిశెట్టి నాగరాజ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ప్రమాణ స్వీకారం మహోత్సవం పదవి అలంకరణ కార్యక్రమాన్ని కనుల పండగగా నిర్వహించారు, ముందుగా కొలిశెట్టి నాగరాజ స్వగృహం వద్ద పట్టణంలోని పలువురు ఆర్యవైశ్యులకు ప్రముఖులకు నాయకులకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు. అనంతరం వారు బంధుమిత్రులతో సహా పలువురు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం చేసిన కొలిశెట్టి నాగరాజా సతీమణి సుధ రాణి దంపతులను పట్టు శాలవా గజమాలలతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు, అనంతరం అక్కడ నుండి బైక్ ర్యాలీతో భారీ స్థాయిగా వారి మాజీ కమిటీ సభ్యులు మరియు పట్టణంలోని పలువురు వ్యాపారస్తులు ఆర్యవైశ్యులు అందరితో కలిసి ఆర్ఆర్ కళ్యాణమండపం వద్దకు చేరుకున్నారు. పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం చేసిన కొలిశెట్టి నాగరాజాకు పట్టణంలోని వైశ్యులందరూ సత్కరించారు. ఈ సందర్భంగా కొలిశెట్టి నాగరాజు మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించి విశేష సంఖ్యలో వైశ్యులందరూ తరలివచ్చి ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొని తమ కుటుంబ సభ్యులను స్టేజి పైన శాలువాలతో సత్కరించి ఆశీర్వదించి తమకు అభినందనలు తెలియజేయడం సంతోషకరన్నారు. ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని వారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలేపాటి సునీల్ కుమార్, వెంకట గణేష్ ట్రేడర్స్ యజమాని తులసి నాగరాజా, తోటం శెట్టి శేషగిరిరావు చిన్ని నాగేంద్ర నూనె రెడ్డయ్య, ఆర్యవైశ్య వర్తక సంగం మాజీ ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్ మాజీ సెక్రటరీలు సకల సురేష్ బాబు వైభవ్ ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్లు మునగా చలమయ్య దర్శి వెంకటేశ్వర్లు సముద్రాల పుల్లయ్య పబ్బతి సత్యనారాయణ, చక్ర పాణి, మెంటా నాగేంద్ర తోపాటు కొలిశెట్టి సత్యనారాయణ, శ్రీ సాయి వెంకటేశ్వర ట్రేడర్స్ పార్ట్నర్ పత్తి రాజా గారికృష్ణ మూర్తి, పబ్బతి హజరత్, చిందుకూరి సుధాకర్, మెంటా ప్రసాద్, లకిడి విజయభాస్కర్, వంకెల సుధాకర్, సూరె వెంకటసుబ్బయ్య, మోహన్, మదల్ల పల్లె వాసు సత్యం, దర్శి సుబ్బరాజా యాదల్ల కృష్ణమూర్తి, జొన్నలగడ్డ సుధాకర్, మెడికల్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల రాధాకృష్ణమూర్తి, సకల గోవిందస్వామి, యువజన సంఘం అధ్యక్షులు భూపాలం రాఘవేంద్రరావు, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**బద్వేలు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :**
రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రైతుల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌రెడ్డిలు అన్నారు. స్థానిక ఆర్ఆర్ కన్వెన్షన్‌లో మార్కెట్ కమిటి చైర్మన్ సుప్రజ, వైస్‌చైర్మన్ రవీంద్రనాథ్‌రెడ్డి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి బీజేపీ కడపజిల్లా పార్లమెంటు అధ్యక్షులు బొమ్మనసుబ్బరాయుడు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శశిభూషణ్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, జనసేన నాయకులు కాటంశెట్టి నాగేంద్ర, సుంకర శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ ఎన్నిక అయిన మార్కెట్ సభ్యులు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా కృషిచేయాలన్నారు. వ్యవసాయ సీజన్‌లో ఉన్న రైతులకు వ్యవసాయ పరికరాలు అందేలా మార్క్‌ఫెడ్ డైరెక్టర్ శశిభూషణ్‌రెడ్డి దృష్టిపెట్టి రైతులకు పరికరాలు వచ్చేలా చూడాలని రితేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రోశన్న, టీడీపీ నాయకులు గుర్రంపాటి వెంగళరెడ్డి, కనమర్లపూటి ప్రసాద్, జనసేన మురళి, కొర్రపాటి సురేంద్రతో పాటు జిల్లాలోని అనేకమంది మార్కెట్ కమిటి చైర్మన్‌లు, బీజేపీ నాయకులు, టీడీపీ నాయకులు జనసేన నాయకులు తదితరులు హాజరయ్యారు.

## వారం నుంచి ఒకటే వాన



**రైల్వేకోడూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త**
మండలంలో గత వారం రోజులుగా ఎడతెరిపిలేని వానతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి పూర్తిస్థాయిలో ఎడతెరిపి లేకుండా వర్షం పడటంతో కూలీలకు పనులు లేక వాహనదారులకు తదితర సమస్యలు ఎక్కువగా మండలంలో ఉత్పన్నమవుతున్నాయి కూలీలు పాదాచార్యులు బయటకు రావాలంటేనే ఇక్కట్లకు గురవుతున్నారు పూర్తిగా మండలంలో ఏ పనికి పోకుండా దాదాపు వారం రోజులుగా ఇళ్లలోనే ఉండడంతో నిరుపేదలు చాలా కష్టాలకు గురి అవుతున్నారు ఏకధాటిగా పడుతున్న వర్షానికి వీధులు జలమయమయ్యాయి ప్రధాన రహదారి పై వరుసపనీరు నూకటి లోతు ఉండడంతో రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి వారం రోజుల నుండి వర్షం విపరీతంగా పడటంతో చిన్నారులకు విపరీతమైన దగ్గు జలుబుతోపాటు జ్వరాలు కూడా విజృంభించడం చిన్నపిల్లల ఆసుపత్రుల్లో కిటకిటలాడుతున్నాయి వర్షం ఎప్పుడు తగ్గుతుందో రామచంద్ర అంటూ నిరుపేదలో కొట్టుమిట్టాడుతున్నారు ఇదే కోవలో బాలపల్లి అటవీ ప్రాంతాల నుండి వరుసపు నీరు ఎక్కువగా రావడంతో వంకుల వాగులు పొంగిపొర్లుతున్నాయి బాలపల్లి చెక్పోస్ట్ దాటిన వెంటనే కొండల నుండి వర్షపు నీరు జలపాతాలను తలపిస్తూ సూపర్ ఉన్నావ్ ఈ వర్షపు నీరు ఆకట్టుకుంటుంది. ఇదే సందర్భంగా వాగేట్టుకోన గొట్టి మానుకోన సెట్టిగుంట ప్రాంతాలలో చెరువులను పర్యవేక్షిస్తూ నిత్యం తాసిల్దార్ అమర్నాథ్, ఎంపీడీవో నాగిరెడ్డి, ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డిలు నిత్యం గస్తీ నిర్వహించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలను కాపాడడంలో తలమునకలై ప్రతినిత్యం వారి వారి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్నారు.

## జాతీయ స్థాయి రగ్బీ క్రీడా పోటీలకు

### పెద్ద కారంపల్లి బాలిక ఎంపిక

**రాజంపేట, డిసెంబర్3 ప్రభాతవార్త**
మండలం పెద్ద కారంపల్లి జడ్పీ హై స్కూల్ 8వ తరగతి విద్యార్థిని వరదరాజు వర్షిత జాతీయ స్థాయి రగ్బీ క్రీడా పోటీలలో పాల్గొనడానికి ఎంపికయ్యారని పీడి. డాక్టర్ కే. పార్థసారథి, హెడ్మాస్టర్ డి.ఇందిర తెలిపారు. ఒడిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ లో నేషనల్ స్థాయి లో జరిగే రగ్బీ మ్యాచ్ లో విద్యార్థిని ఆడనున్నారు. డిసెంబర్ 1 వ తేదీన కృష్ణ జిల్లా, గన్నవరం లో జరిగిన రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారంపల్లె రాజంపేట మండలం నుండి వరదరాజు వర్షిత ఆడి ప్రతిభ చూపారు దీంతో జాతీయ పోటీలకుకు ఎంపికైంది. ఈ సందర్భంగా బుధవారం తండ్రి నరేంద్ర వర్మ తల్లి అరుణ కుమారి రగ్బీ మ్యాచ్ లో ఆడి గెలుపొంది, నేషనల్ స్థాయి లో ఒడిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ లో జరిగే పోటీలకు హాజరు అవుతున్న సందర్భంగా వర్షితకు ప్రధానోపాధ్యాయులు రాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.



## ఫీజుల దోపిడీని అరికట్టాలని ఆందోళన




**ఎడ్యుకేషన్ డిసెంబర్ 3 ప్రభాతవార్త :**
పదవ తరగతి పరీక్ష ఫీజుల పేరుతో దోపిడికి పాల్పడుతున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై విచారణ జరపకుండా నిర్లక్ష్యం వహిస్తున్న పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ వైఖరికి నిరసనగా పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయం ఎదుట కడప నగరంలో బుధవారం పిడిఎస్ యు మరియు విద్యార్థి యువజన సంఘాలు పేరెంట్స్ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ ఎనిమిది జిల్లాల పరిధిలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా 125 రూపాయలు పరీక్ష ఫీజులు విద్యార్థులు వారి తల్లిదండ్రుల దగ్గర నుండి తీసుకోవాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా అధికంగా వసూలు చేస్తున్నారని, ఆర్జెడి కార్యాలయపు అధికారులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు తనిఖీ చేసిన దాఖలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డిఎం ఓబులేష్ యాదవ్, పిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొడవటిగంటి నాగరాజు, పేరెంట్స్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు, సహాయ కార్యదర్శిలు కొట్టం సుబ్బారావు , వెంకటసుబ్బయ్య, అంబేద్కర్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగిపోగు ఓబయ్య , ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్ సంస్థ అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు రమావత్ జగన్ నాయక్,ఎన్ఎస్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వండి




**ప్రొద్దుటూరు డిసెంబర్ 3 ప్రభాతవార్త**
రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించి క్రిమిసంహారక మందులు తగ్గించి సేంద్రియ ఎరువులతో పంటలు పండించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం రైతన్నా మీ కోసం ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు మండలం ఉప్పరపల్లె గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగు చేస్తున్న పంటలపై వాటి దిగుబడులపై ఉపయోగిస్తున్న ఎరువులపై ఆయన రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమని, పాడిపంటల పై అధికంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజానీకం ఆదారపడి వుందని వివరించారు. ప్రస్తుతం సాంకేతి పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిందని ఆ టెక్నాలజీ సహాయంతో, వ్యవసాయాధికారుల సలహాలు పాటిస్తూ రైతులు కూడా వ్యవసాయం ఆధునిక పద్దతులలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేడిఏ చంద్రానాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వద్ది సురేఖ, ఏడి అనిత, ఉప్పరపల్లె సుధాకర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, బొజ్జవారి పల్లె లక్ష్మయ్య, ఏఓ వరహరి, లింగాపురం ఏజిఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొని రెడ్డి శివచంద్రారెడ్డి, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రాణాంతకం కాదు

**పీలేరు డిసెంబర్ 3 ప్రభాతవార్త:**
జ్వర సంబంధమైన అనారోగ్య లక్షణాలు బహుశా స్క్రబ్ టైఫస్ కావచ్చు నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్ ని సంప్రదించాలని వైద్యురాలు శ్రీగిరీష అన్నారు. బుధవారం తలుపుల పిహెచ్ సి ప్రధాన వైద్యాధికారులు డా: శ్రీగిరీష వారి సిబ్బందితో కలిసి పురవీధుల్లో "స్క్రబ్ టైఫస్ నివారణ చర్యలు " అంశముపై అవగాహన కల్పించారు. కిటకము కుట్టినచోట నల్లని మచ్చలు,దద్దుర్లు, తీవ్ర తల, ఒంటి నొప్పులతో కూడిన జ్వరం, కండ్ల కళక లక్షణాలతో మొదలయ్యే "స్క్రబ్ టైఫస్" వ్యాధి రికెట్సియా కుటుంబానికి చెందిన "ఓరియంటి సుట్సుగముసి అనే బాక్టీరియా" సంక్రమణ కలిగిన బిగ్గర మైట్ కిటకము వ్యక్తిని కుడితే ఈ వ్యాధి వస్తుందని, రక్త పరీక్షల ద్వారానే కనుగొనే ఈ వ్యాధి వ్యక్తి నుండి వ్యక్తికి రాదని, ప్రాణాంతకమే లేని ఈ వ్యాధికి వ్యాక్సిన్లు లేవని, వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా..ఎలుకలు, చుంచు, చిట్టి ఎలుకలు పందికొక్కులు నిర్మూలించాలని మరియు ఇవి సంచరించే ప్రాంతాల్లోని గడ్డిపై నిద్రించుట, కూర్చొనుట చేయరాదని. నివాస ప్రాంత పరిసరాల్లో గడ్డిపై గమాక్సిన్/మలాథియన్,లాంటివి పిచ్చికారి చేయాలని వ్యాధిపై శ్రీగిరీష అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య,ఏయన్ యం ఫామున్నిసా,ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.




అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## రాష్ట్ర స్థాయి భగవద్గీత పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

**నందలూరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త:**



శివ దర్శనానంద స్పిర్చువల్ ట్రస్ట్ ప్రొద్దుటూరు సోమవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి భగవద్గీత పోటీల్లో శ్రీ అన్నమాచార్య అకాడమీకి చెందిన విద్యార్థిని ఓ. హారికా రెడ్డి 1st క్లాస్ ఉత్తమ ప్రతిభ కనబర్చింది. దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొనగా హారికా రెడ్డి జోనల్ స్థాయిలో మెరిసింది. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ సమ్మెట శివ ప్రసాద్ విద్యార్థిని హారికను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హారికా విజయం తమ సంస్థకు గర్వకారణం అని కొనియాడారు. తను ఇంకా ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు మాడపూరి హేమలత, బాల ఆంజనేయులు, సమ్మెట ఉమామహేశ్వరరావు, రిటైర్డ్ ఎల్ఐసి ఏవో మాడ పూరి సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు లలిత తదితరులు పాల్గొన్నారు.

## ద్విత్వ తుఫాను ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి



పరిశీలిస్తున్న అధికారులు

**పీలేరు డిసెంబర్ 3 ప్రభాతవార్త:**
గత నాలుగు రోజులుగా కురుస్తున్న తుఫాను సందర్భంగా తహసిల్దార్ ఎంపీడీవో ఇరిగేషన్ ఏఈతో కలిసి మండల పరిధిలో ఉన్న అయ్యప్ప నాయన చెరువు నాయన వారి పల్లి చెరువు మరవకుంట ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించినట్లు తాసిల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాలలో పల్లెల్లో చెరువులు, కుంటలు సమీపంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా ప్రమాదం అని సంభవిస్తే తచ్ఛణం తమకు తెలియజేయాలని ఆయన కోరారు తాసిల్దార్ కార్యాలయంలో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటామని ఎవరికైనా ప్రమాదం అని తెలిసిన వెంటనే తమ నెంబర్కు ఫోన్ చేయాలని ఆయన గుర్తు చేశారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివశంకర్ ఇరిగేషన్ ఏవి రెవెన్యూ ఇన్స్పెక్టర్ మురగయ్య మండల సర్వేయర్ రెడ్డి శేఖర్ తోపాటు పలువురు సిబ్బంది ఏరియల్ సర్వేలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు అదేవిధంగా డ్రోన్ సహకారముతో గ్రామాలను గుర్తించి గ్రామాలను గుర్తించి డ్రోన్ సహాయముతో ప్రమాదాలను గ్రహిస్తామని తహసిల్దార్ అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ పోలీసుల

# దౌర్జన్యాలను ఎదుర్కొంటాం

### ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎస్వీ సతీష్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అవినాష్ రెడ్డి

**పులివెందుల డిసెంబర్ 3, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కడప జిల్లా వ్యాప్తంగా, పులివెందుల నియోజక వర్గంలో టీడీపీ నాయకుల, పోలీసుల దౌర్జన్యాలను సమర్థవంతంగా ఎదుర్కొంటామని, ప్రజల దగ్గరికి వెళ్ళి ఓటు అడిగే పరిస్థితి కూటమి నాయకులకు లేదు అని అందుకే క్రైమ్‌ను నమ్ముకుని రాజకీయాలు చేసి ప్రజా క్షేత్రంలో గెలవాలని చూస్తున్నారు అని వైయస్సార్ కడప జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డిలు అన్నారు. వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక ఎస్వీఎస్సార్ కళ్యాణ మండపంలో నియోజక వర్గంలోని వైసిపి నాయకులకు కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి దివంగతనేత వైయస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను గాలికి వదిలి, పోలీసులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని కూటమి నాయకులు అభివృద్ధి కన్నా క్రైమ్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో పోలీసులను అడ్డుపెట్టుకొని టీడీపీ గూండాలు దౌర్జన్యం చేశారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ జెండా ఎగరేస్తామన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా ఇచ్చే పరిస్థితి లేదు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పీపీపీ విధానం జనసేన నేత పవన్ కళ్యాణ్ కి బాగా వర్తిస్తుందని పీపీపీ అంటే పవర్ ప్రోటోకాల్ ప్యాకేజ్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, తొండూరు ఇంచార్జ్ మదన్మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, వైసిపి ఎంపీపీలు, జడ్పిటిసిలు, మండల కన్వీనర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులు భాగస్వాములు అయ్యేలా చూడాలి

**పీలేరు, డిసెంబర్ 3 ప్రభాతవార్త :**
సామాజిక అభివృద్ధిలో దివ్యాంగులను కూడా భాగస్వాములు అయ్యేలా చూడాలని 11వ అదనపు జిల్లా జడ్జి మహేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జియావుద్దీన్ షేక్ తెలిపారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి న్యాయమూర్తులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లల శ్రేయస్సును, వారి అభివృద్ధిని కోరుకుంటూ వారిని అన్ని రంగాలలో ప్రోత్సహించడం లక్ష్యంగా ఉండాలని అన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తూ వారి విద్యాభివృద్ధికి సహకరిస్తోందని, వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సామాజిక అభివృద్ధిలో వీరిని కలుపుకుని పురోగతిని సాధించాలని చెప్పారు. కాబట్టి, ఇలాంటి విద్యార్థులను అందరూ ప్రోత్సహించాలని తెలియజేశారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు మండల అభివృద్ధి అధికారి శివ శంకరయ్య, మండల విద్యాశాఖ అధికారిణి పద్మావతి, జిల్లా పరిషత్ ప్రధాన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి, స్పెషల్ ఎడ్యుకేటర్ లలిత కుమారి, భవిత పాఠశాల ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, ధరణిజ, సి.ఆర్.పి మురళీధర్ రాజు, కేర్ గీవర్ వాలంటర్ శైలజ, విద్యార్థుల తల్లిదండ్రులు, న్యాయశాఖ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న న్యాయమూర్తులు

## చౌడేశ్వరి అమ్మవారి హుండీ ఆదాయం

**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 3, ప్రభాత వార్త:**
స్థానిక వసంత పేటలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో బుధవారం హుండీ లెక్కించామని దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ ఈఓ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. అమ్మవారి భక్తులు, ద్వార్శల లక్ష్మిరెడ్డి సమక్షంలో జరిగిన ఈ లెక్కింపులో 8 నెలల కాలానికి గానూ 2,57,306 రూపాయల ఆదాయం వచ్చిందని వివరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారణ పరమ పవిత్రం



మంత్రి రాంప్రసాద్ రెడ్డిని సన్మానిస్తున్న అయ్యప్ప భక్తులు

**రాయచోటి, డిసెంబర్ 03 ప్రభాతవార్త**
అయ్యప్ప స్వామి మాలధారణ ధరించడం పరమ పవిత్రం అని, ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం పట్టణ పరిధిలోని మణికంఠ గిరి మీద వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి అయ్యప్ప స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అయ్యప్పమాలధారణ స్వాముల ఆహ్వానం మేరకు అన్నదాన (భిక్ష) కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అయ్యప్ప మాలధారణ భక్తులతో కలిసి వారికి బిక్ష వడ్డించి ఆయన బిక్ష స్వీకరించారు. అనంతరం మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మంలో అయ్యప్ప మాల కు ఒక ప్రత్యేక స్థానం ఉందని, చెడును మనలోనించి పారతోలేందుకు కఠినమైన మాల ధారణ ధరించి దీక్ష చేయడం గొప్ప విషయమన్నారు. మణికంఠ స్వామి దీక్ష ధరించిన వారు స్వామివారి దర్శనము అనంతరం తిరుగు ప్రయాణంలో తగు జాగ్రత్తలు తీసుకొని క్షేమంగా ఇండ్లకు చేరుకోవాలని ఆయన అయ్యప్ప స్వాములకు సూచించారు. మంత్రిని అయ్యప్ప స్వాములు సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మడితాటి శ్రీనివాసులురెడ్డి, రంజిత్‌రాయల్, గురుస్వాములు పాల్గొన్నారు.

## రైతులకు అభివృద్ధికి పాటు పడతాం

### మార్కెట్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అన్నరెడ్డి చంద్రకళావతి




**బద్వేల్ అర్బన్ డిసెంబర్ 03 ప్రభాతవార్త :**
బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా క్లాస్ 1 కాంట్రాక్టర్ సుధా కన్స్ట్రక్షన్స్ యజమాని అన్నరెడ్డి రమణారెడ్డి వారి సతీమణి అన్నరెడ్డి చంద్రకళావతి బుధవారం అటహాసంగా ఆర్ఆర్ కళ్యాణమండపంలో పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు, డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన అన్నరెడ్డి చంద్రకళావతికి పలువురు వారి బంధుమిత్రులు నాయకులు వారి గ్రామస్తులు శాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించి వారికి అభినందనలు తెలిపారు, భవిష్యత్తులో ఇటువంటి పదవులు మరెన్నో అలంకరించాలని రైతుల సమస్యల పట్ల కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, అన్నరెడ్డి అశోక్‌కుమార్‌రెడ్డి, రామిరెడ్డి, మనోజ్ అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, కుటుంబ సభ్యులు,కంభం సుబ్బారెడ్డి,కంభం వెంకట రెడ్డి,నడిపి వెంకట సుబ్బారెడ్డి, అన్నంరెడ్డి కృష్ణరెడ్డి, అన్నంరెడ్డి నడిపి సుబ్బారెడ్డి, రెడ్డెరి చెన్నారెడ్డి, రెడ్డె శేఖర్ రెడ్డి, రెడ్డెరి రవి రెడ్డి, కే.పీ చెన్నారెడ్డి, శేఖర్ రెడ్డి,కేశవులు, కొండయ్య, ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

**పలువురు నాయకులకు ఘన సన్మానం :**
టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఇన్చార్జి రితేస్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు బుధవారం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన అన్నపురెడ్డి చంద్రకళావతి క్లాస్ వన్ కాంట్రాక్టర్ అన్నరెడ్డి రమణారెడ్డిలు నాయకులను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు



## డ్రోన్ కెమెరాలతో నిఘా

**కడప క్రైం, డిసెంబరు 3, ప్రభాతవార్త:**
గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీసు అధికారులు స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో వన్‌టౌన్ సీఐ చిన్న పెద్దయ్య ఆధ్వర్యంలో కడప నగరం వన్‌టౌన్ పీఎస్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు నిర్వహించారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల సాయంతో జల్లెడ పడుతున్నారు. బుధవారం అనుమానాస్పదంగా సంచరించే వారిపై నిఘా ఉంచడంతో పాటు గంజాయిని సేవించే వారిని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించేందుకు విస్తృత చర్యలు చేపట్టారు. నగరంలోని బుగ్గవంక పరివాహక ప్రాంతం, గుర్రాలగడ్డ, పాత బస్టాండ్, నాగరాజుపేట, రాయల్ థియేటర్ పరిసరాల్లో పాత భవనాలు, ఇళ్లు ఉన్న ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో నిరంతరం కడప నగరంలోని అనుమానిత ప్రాంతాలను పోలీసు శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఆర్బీకేల్లో రైతన్న మీకోసం

**నందలూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త:**



మండలంలోని నూకినేని పల్లె, లేబాక, నందలూరు, అడపూరు రైతు భరోసా కేంద్రాల్లో బుధవారం రైతన్న మీ కోసం వర్క్‌షాప్‌లు నిర్వహించారు. అడపూరు రైతు సేవా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మల్లికార్జున ప్రభుత్వం సూచించిన ఐదు సూత్రాలు, రాబోయే మూడు సీజన్ల కార్యాచరణ ప్రణాళిక, యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. టీడీపీ మండల అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు మద్దతు కార్యక్రమాలను వివరించారు. ఏపీఎం శ్రీనివాసులు డిఆర్డిఏ అందిస్తున్న సేవలు, కిచెన్ గార్డెన్ ప్రోత్సాహం గురించి తెలియజేశారు. వెటర్నరీ డాక్టర్ మాధవీలత తమ శాఖ సంయుక్తంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ జనరల్ సెక్రటరీ గొబ్బిళ్ల సుబ్బరాయుడు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ప్రెసిడెంట్ తాటి సుబ్బరాయుడు, ఐ టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, వ్యవసాయ అసిస్టెంట్ విజయ, వెటర్నరీ అసిస్టెంట్ రెడ్డి ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.